


www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 23, అక్టోబర్ 2025 | పేజీలు 4


# నవీన్ యాదవ్

# గెలుపు ఖాయం!



- జూబ్లీహిల్స్ అసెంబ్లీ సీట్ హస్తగతం కానుందా!
- నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనా !
- బీసీలు ,ముస్లిమ్స్ ఏకపక్షంగా ఓట్లేసే పరిస్థితి
- కేవలం సానుభూతి పైనే ఆధారపడ్డ బీఆర్ఎస్
- నామమాత్రంగా పోటీలో ఉన్న కమలం పార్టీ
- కాంగ్రెస్‌కు సపోర్ట్ చేస్తున్న ఎంఐఎం పార్టీ

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–అక్టోబర్ 23:

తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఇప్పుడు వేడి పుట్టిస్తుంది. మాగంటి గోపినాథ్ మరణంతో అనివార్యమైన ఎన్నిక. ఈ క్రమంలో బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణిని రంగంలోకి దింపింది. కాంగ్రెస్ నుంచి యువనేత నవీన్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ఎంఐఎం కాంగ్రెస్‌కు సపోర్ట్ చేయడంతో నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడక మాదిరి అవుతుందని తెలుస్తుంది. దీనిపై ఫోకస్ న్యూస్ ఈరోజు ప్రత్యేక కథనం.. మిగతా 2లో..
















# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం..!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాజకీయాల్లో ఒక వైపు బీసీ రిజర్వేషన్స్ గొడవ, మరో వైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయ వేడిని రాజేస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఒక్క తెలంగాణలోనే కాదు ఏపీలోనూ చర్చనీయం అవుతుంది. సెటిలర్స్ అధికంగా ఉండే ఈ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారో అనే ఆసక్తి ఎపిలో కూడా ఉంటుంది. గత ఎన్నికల్లో ఈ సీటును బీఆర్ఎస్ గెలుచుకుంది. మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. అయన మరణంతో ఉపఎన్నిక జరుగుతుంది. బిఆర్ఎస్ గోపినాథ్ భార్య సునీతకు టికెట్ ఇచ్చింది. సానుభూతి ఓట్లు పడతాయని భా విస్తుంది. ఒక్క సానుభూతి మినహా ఈ ఉపఎన్నికల్లో బీఆర్ ఎస్ చెప్పుకునే అంశం పెద్దగా ఏమి లేదు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి రెండేళ్లు కావస్తుంది. పార్టీ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కె పరిమితమయ్యారు. ముఖ్యనేతలు చుట్టూ కేసులు ఉచ్చు బిగిస్తున్నాయి. పైగా కవిత రూపంలో పార్టీకి ఎంతో డ్యామేజ్ జరిగింది. దింతో బీఆర్ఎస్ విజయం అంత ఈజీ కాదని తెలుస్తుంది. అధికార కాంగ్రెస్ పార్టీ యువనేత నవీన్ యాదవ్‌ను బరిలోకి దింపింది. దింతో ఒక్కసారిగా సమీకరణాలు మారిపోయాయి. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు అగ్రకులాలకు టికెట్‌లు ఇస్తే కాంగ్రెస్ మాత్రం వ్యూహాత్మకముగా ఒక బీసీని రంగంలోకి దింపింది. పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ కల్పించామని చెబుతుంది. బీజేపీ దానిని ఆపుతుందని విమర్శిస్తోంది. దింతో బీసీ సామాజిక వర్గాలు ఏక తాటి పైకి రానున్నాయి. ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు అవకాశాలు కనబడుతన్నాయి. మరో వైపు యువ నేత నవీన్ యాదవ్‌కు మంచి ట్రాక్ రికార్డు ఉంది. 2014 ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఎంఐఎం నుంచి పోటీచేసి రెండవ స్థానంలో నిలిచారు. 2018లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి 20వేల వరకు ఓట్లు సాధించారు .ఓడినా నియోజకవర్గాన్ని అంటి పెట్టుకునే ఉన్నారు. నవీన్ యాదవ్ కుటుంబానికి యూసుఫ్ గూడ, బోరబండ, రహ్మత్ నగర్ డివిజన్లలో మంచి పేరు ఉంది. ఇంకో వైపు నియోజకవర్గంలోలి గట్టి పట్టున్న ఎంఐఎం పార్టీ ఈసారి పోటీ చేయకుండా నవీన్ యాదవ్ కు సపోర్ట్ చేస్తుంది. గతంలో ఎంఐఎంతో ఉన్న సంబంధాలు ఉండడంతో ఆ పార్టీ చీఫ్ అసద్దుదిన్ ఒవైసీ స్వయంగా నవీన్ యాదవ్‌కు మద్దతు ప్రకటించడం విశేషం. ఎర్రగడ్డ, బోరబండ, రహ్మత్ నగర్ డివిజన్‌లలో ఎంఐఎం పార్టీకి గట్టి పట్టుంది. పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. గ్రేటర్ హైదరాబాద్‌లో గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీట్ కూడా గెలవలేదు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాత్రం విజయం సాధించింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లో కూడా విజయం సాధించాలని గట్టి పట్టుదలతో ఉంది. అందుకే పార్టీ శ్రేణులను రంగంలోకి దింపింది .సీనియర్ నేతలు సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. టికెట్ కోసం పోటీ పడిన అంజన్ కుమార్ యాదవ్ సైతం నవీన్ యాదవ్‌కు సపోర్ట్ చేస్తున్నారు. ఆయన కుమారుడు, రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఇప్పుడు నవీన్ యాదవ్ తో కలిసి ప్రచారం చేస్తున్నారు. వి.హనుమంతరావు లాంటి నేతలు సైతం నవీన్ యాదవ్ కోసం రంగంలోకి దిగారు. దింతో నవీన్ యాదవ్ విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి. మరోవైపు బీజేపీ దీపక్ రెడ్డిని మరోసారి బరిలోకి నిలిపింది. గత నాలుగు ఎన్నికలను పరిశీలిస్తే జూబ్లీహిల్స్‌లో కాషాయ పార్టీకి అంత సీన్ లేదని తెలుస్తుంది. ఇంకో వైపు బీసీ రిజర్వేషన్స్ బీజేపీనే ఆపిందనే విమర్శలు వస్తున్నాయి. దింతో బీజేపీ పోటీ నామ మాత్రంగానే ఉందని చెప్పొచ్చు. పైగా బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రచారం చేయడానికి సీనియర్లు కూడా రావడంలేదు. కిషన్‌రెడ్డి ఒక్కరే భుజానకేసుకున్నట్లు తెలుస్తుంది. కేవలం హిందుత్వ ఓట్ల పైనే ఆధారపడి బీజేపీ ఇక్కడ గెలవడం అసంభవం అనే చెప్పాలి. దింతో పోటీ ద్విముఖంగా మారింది. బీఆర్ఎస్–కాంగ్రెస్ మద్యే ప్రధాన పోటీ ఉండనుంది. ఏ ఎన్నికల్లో గెలవడం కాంగ్రెస్ పార్టీకి ఎంత ముఖ్యమో, వ్యక్తిగతముగా రేవంత్ కు అంతే ముఖ్యం. అందుకే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇక యువనేత నవీన్ యాదవ్‌కు మంచి ఫాలోయింగ్ ఉంది. నామినేషన్స్ రోజే పెద్ద సంఖ్యలో జనం హాజరయ్యారు. యువతను ఆకర్షించే శక్తీ నవీన్ యాదవ్‌కు ఉంది. ఉన్నత విద్యావంతుడు కావడంతో మాస్‌తో పాటు క్లాస్ వర్గాలకు కూడా దగ్గరగా ఉంటారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే నియోజకవర్గాన్ని కలయతిరిగారు. ఎవరికీ ఏ ఆపద వచ్చినా ముందుంటారు. సామాన్య జనంతో మమేకం అవ్వడం మొదటి నుంచి అలవాటు. దింతో కాంగ్రెస్‌లోని వర్గాలు అన్ని నవీన్‌కు సపోర్ట్ చేస్తున్నాయి .ప్రజలు సైతము యువ నేతకు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ క్రమంలో నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకనే అని చెప్పొచ్చు.











